# ముఖ్యమంత్రి గారి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన – 2 27, అక్టోబర్, 2014

విజయ పాల ఉత్పత్తిదారులకు బోనస్ రూపంలో లీటరు ఒక్కొంటికి 4 రూపాయలు చెల్లించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ.కె.చంద్రశేఖర రావు ప్రకటించటంపట్ల తెలంగాణ విజయపాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని తెలంగాణ విజయపాల ఉత్పత్తిదారుల సహకార సంఘం యూనియన్ నాయకులు చింతకుంట తిరుపతి రెడ్డి, యూనియన్ సభ్యులు కలిసి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వలన కొన్ని లక్షల విజయ పాల ఉత్పత్తి దారుల కుటుంబాలలో ఆనందాన్ని చూస్తున్నామని యూనియన్ నాయకులు తెలిపారు. గత ముఖ్యమంత్రుల పరిపాలనలో వారి సొంత డైరీల ద్వార పాలు సేకరించి, వినియోగదారులకు కల్తీ చేసిన పాలు అధిక ధరలకు అమ్మేవారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. లీటరుకు 4 రూపాయలు అధికంగా చెల్లించడం ద్వారా రాష్ట్ర ఖజానాకు భారం పడుతున్నా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు ముఖ్యమంత్రికి ఎప్పటికీ రుణపడి ఉంటామని సంఘునాయకులు అన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం